క్లుప్తంగా

ముస్లింల పవిత్ర మాసం రంజాన్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా

పాల్వంచ: ముస్లింలకు పవిత్ర ఉపవాస మాసం రంజాన్ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పాత పాల్వంచ మజీద్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మాట్లాడుతూ.. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, ఎస్‌కె.జానీమియా, కరీం, సిరాజ్, హబీబ్, ఫరీద్, బాబా, బొందిలి రాంబాబు, యాదయ్య, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

నాగమణికి పురస్కారం


పురస్కారం అందుకుంటున్న కేఎల్‌ఆర్ విద్యా సంస్థల చైర్మన్ నాగమణి

పాల్వంచ: ఈనెల 23వ తేదీన హైదరాబాద్‌లో హైబిజ్ టీవీ ఆధ్వర్యంలో జరిగిన కార్యాక్రమంలో పాల్వంచ కేఎల్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ కె.నాగమణి మహిళా నాయకత్వ పురస్కారం -2023 అందుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు గౌరవ పురస్కారాల్లో భాగంగా నాగమణి ఎంపికయ్యారు. డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్, ఐఏఎస్ ఆఫీసర్ భారతి హొళ్లికేరి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

పట్టుబడిన వాహనాలకు వేలంపాట

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణ పరిధి రైటర్‌బస్తీలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో గతంలో వివిధ కేసులలో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలకు శనివారం వేలంపాట జరుగనుందని స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య సమక్షంలో వేలంపాట జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వాహనాలకు నిర్ణయించిన ధరలో 50 శాతం ఈఎండీ చెల్లించి పాటలో పాల్గొనాలని తెలిపారు.

అధ్వానంగా హాస్టల్ భోజనం

ఇల్లెందు: స్థానిక పీఎంహెచ్ బాలుర హాస్టల్ పర్యవేక్షణ అధ్వానంగా మారింది. శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నాయకులు హాస్టల్‌ను తనిఖీ చేశారు. పీడీఎస్‌యూ కోశాధికారి గణేష్ మాట్లాడుతూ.. వంటలు సకాలంలో సక్రమంగా తయారు చేయకపోవటం వల్ల విద్యార్థులు కారంపొడితో అన్నం తింటున్నారని తెలిపారు. బియ్యం, కూరగాయలలో పురుగులు వస్తున్నాయని, విద్యార్థులు అనారోగ్యం బారిన పడినా పట్టించుకునే వారు కరువయ్యారని వాపోయారు. హాస్టల్ సందర్శన కార్యక్రమంలో పీడీఎస్‌యూ నేతలు సిద్ధు, ప్రభాకర్, కుమార్ పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ ప్రారంభం

ఇల్లెందు: పట్టణంలోని 11వ వార్డు సింగరేణి స్కూల్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. శుక్రవారం స్థానిక వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కంటి వెలుగు కార్యక్రమంలో పేదలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల కంటి సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. దీని ద్వారా ఎంతోమంది పేదలు ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకుని లబ్ధిపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, కౌన్సిలర్లు చీమల సుజాత రమేష్, సందా బిందు ప్రవీణ్, స్వాతి కిరణ్, సామల మాధవి రవితేజ, పత్తి స్వప్న, తార, హరికృష్ణ, మురళీ పాల్గొన్నారు.

రాజు కుటుంబాన్ని ఆదుకోవాలి

పాల్వంచరూరల్: రేగులగూడెం గ్రామానికి చెందిన చంద్రాలగూడెం నుంచి ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గం మధ్యలో రోడ్డుపై కూలిన చెట్టుకు ఢీకొని మృతి చెందిన మక్కటి రాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో రాజు మృతదేహాన్ని శుక్రవారం కూనంనేని సందర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నిరుపేద గిరిజనుడైన రాజు అకస్మిక మృతితో భార్య, ముగ్గురు కుమార్తెలకు ఆధారం లేకుండా పోయిందని, ప్రభుత్వం రాజు కుమార్తెలకు పూర్తి విద్యను అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పంచాయతీలకు అవార్డులు ప్రదానం


చుంచుపల్లి: సన్మానం పొందిన చుంచుపల్లి మండలంలోని సర్పంచ్‌లు, కార్యదర్శులు

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలో నేషనల్ పంచాయితీ అవార్డులకు ఎంపిక అయిన పంచాయతీలకు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు సర్టిఫికెట్, మెమెంటోలు అందజేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బావోజీ తండా, ఎదురుగడ్డ, హమాలికాలనీ, మైలారం, శేషగిరినగర్, లక్ష్మీదేవిపల్లి, ప్రశాంతినగర్, శ్రీనగర్ కాలనీ, కారుకొండ, దుద్యాతండా, అశోక్‌నగర్‌కాలనీ, గట్టుమల్ల, అనిశెట్టిపల్లి, లాల్‌తండా, సీతారాంపురం, లక్ష్మీపురం, కొత్త చింతకుంట, రేగళ్ల పంచాయతీలు అవార్డులకు ఎంపికయ్యాయి. కార్యక్రమం ఎంపీపీ భూక్యా సోనా అధ్యక్షతన నిర్వహించగా.. ఎంపీడీఓ రామారావు, ఎంపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: జగన్నాథపురంలోని రైతువేదికలో శుక్రవారం జాతీయ పంచాయతీ అవార్డులు పొందిన 17 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, కార్యదర్శులకు అయిన అవార్డులు, ప్రశంసా పత్రాలను డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రదానం చేశారు. జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, వైస్‌ఎంపీపీ మార్గం గురవయ్య, ఎంపీడీఓ జి.రవీంద్రప్రసాద్, ఎంపీఓ నారాయణ, మహిపతిరామలింగం పాల్గొన్నారు.

టేకులపల్లి: మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు అవార్డులు లభించాయి. ఈ మేరకు శుక్రవారం ఎంపీపీ భూక్యా రాధ అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో 14 గ్రామ పంచాయతీలకు లభించిన 27 అవార్డుల ప్రశంసా పత్రాలు, మెమెంటోలను ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులను శాలువాతో సన్మానించి అందజేశారు. ఎంపీడీఓ దుద్దుకూరి బాలరాజు మాట్లాడుతూ.. కార్యదర్శులు, సర్పంచ్‌లు ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతగా పని చేయాలన్నారు. బోడు, చింతోనిచెలక, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్, శంభునిగూడెం, రామచంద్రునిపేట, మొక్కంపాడు, సులానగర్, గోల్యాతండా, టేకులపల్లి, బిల్లుడుతండా, గొల్లపల్లి, రోళ్లపాడు, ఎర్రాయిగూడెం, చింతలంక పంచాయతీలు అవార్డులు సాధించాయి.

చుంచుపల్లి: జాతీయస్థాయిలో ఉత్తమ పనితీరు కనపరిచిన పలు గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, కార్యదర్శులను జెడ్పీ సీఈఓ విద్యాలత, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారందరికీ ప్రశంస పత్రాలను అందజేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీఓ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: సర్పంచ్‌లు, కార్యదర్శులు సమష్టిగా మరింత మెరుగ్గా పనిచేసి పల్లెలను తీర్చిదిద్దాలని ఎంపీపీ చీమల నాగరత్నమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటైన కార్యక్రమంలో 11 గ్రామపంచాయతీలకు శుక్రవారం ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు ఘాజీ, ఎంపీఓ చిరంజీవి, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: నేషనల్ పంచాయతీ అవార్డులకు ఎంపికైన 13 గ్రామ పంచాయతీలకు శుక్రవారం జూలూరుపాడు ఎంపీపీ లావుడ్యా సోనీ, ఎంపీపీ తాళ్లూరి, ఎంపీఓ డి.రామారావు అవార్డులు ప్రదానం చేశారు. స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, సెక్రటరీలను సన్మానించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. 13 గ్రామ పంచాయతీలకు ఉత్తమ అవార్డులు లభించాయి. కాకర్ల, వెంగన్నపాలెం, కొత్తూరు, అనంతారం, గుండ్లరేవు, కొమ్ముగూడెం, గుండెపుడి, నల్లబండబోడు, సురారం, భేతాళపాడు, మాచినేనిపేట, వినోభానగర్, జూలూరుపాడు గ్రామ పంచాయతీలకు అవార్డులు వచ్చాయి. కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోత్ రమాదేవి, గలిగె సావిత్రి, బూరం వెంకటలక్ష్మి, బోడా కైక, బానోత్ నరసింహారావు, ముక్తి నరసింహారావు, బానోత్ కళావతి, గుగులోత్ రాందాస్, సపావట్ మంగీ, భూక్యా పద్మ, గుండెపిన్ని విజయ పాల్గొన్నారు.

సుజాతనగర్: సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీడీఓ టి.వెంకటలక్ష్మి అన్నారు. నేషనల్ అవార్డుల్లో భాగంగా మండలంలోని 8 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను స్థానిక రైతువేదికలో శుక్రవారం సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు.

సుజాతనగర్, నిమ్మలగూడెం, గరీబ్‌పేట, 2ఇంక్‌లైన్, మాలబంజర, కోయగూడెం, సీతంపేట, సింగభూపాలెం గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులను శాలువాలు, మెమెంటోలతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి త్రినాథ్‌బాబు, ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి, ఎంపీఓ ఖాజా మొహినుద్దీన్ ఖాన్, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.


ఇల్లెందురూరల్: ప్రశంసాపత్రాలు అందుకున్న సర్పంచ్‌లు, కార్యదర్శులతో ఎంపీపీ నాగరత్నమ్మ


పాల్వంచరూరల్: అవార్డులు ప్రదానం చేస్తున్న కొత్వాల శ్రీనివాసరావు


జూలూరుపాడు: ఎంపీడీఓ రవి, ఎంపీఓ రామారావులను సన్మానిస్తున్న సెక్రటరీలు


సుజాతనగర్: సర్పంచ్, కార్యదర్శిని సన్మానిస్తున్న దృశ్యం


టేకులపల్లి: అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు, కార్యదర్శులు

ఉద్యోగ భద్రతకు పోరాడుదాం..


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

పాల్వంచ: పరిశ్రమల రక్షణ, ఉద్యోగ భద్రతకు పోరాటాలు నిర్వహించాలని ఇఫ్టూ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు సింగు ఉపేందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాసు అన్నారు. శుక్రవారం పాల్వంచలో ఏప్రిల్ 2, 3 తేదీల్లో కొత్తగూడెంలో జరిగే ఇఫ్టూ రాష్ట్ర రెండో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. దేశ కార్మికవర్గం ఎన్నో వీరోచిత పోరాటాలతో సాధించి అనుభవిస్తున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, కార్మికవర్గానికి పెద్ద దెబ్బ అన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్నాయని, కార్మికులు హక్కులు కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎల్.విశ్వనాథం, ఎండీ రాసుద్దీన్, సీతారామయ్య, వీరమల్ల సురేశ్‌కుమార్, కొండపల్లి శ్రీనివాస్, నరసింహా, రాములు, అలీముద్దీన్, గట్టయ్య, నరసింహ, వరలక్ష్మి పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

జూలూరుపాడు: కొమ్ముగూడెం గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జూలూరుపాడు జెడ్పీటీసీ సభ్యురాలు భూక్యా కళావతి, ఎంపీపీ లావుడ్యా సోనీ, సర్పంచ్ బానోత్ శాంతిలాల్ భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. బానోత్ కిషన్, ధరంసోత్ రాములు, భూక్యా కిషన్ పాల్గొన్నారు.

మట్టి తవ్వకాన్ని అడ్డుకున్న అధికారులు

టేకులపల్లి: రిజర్వు ఫారెస్టులో అక్రమంగా మొరం తోలకాన్ని అటవీ అధికారులు అడ్డుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఎఫ్‌ఆర్‌ఓ ముఖ్తార్ హుస్సేన్ తెలిపిన వివరాలు.. టేకులపల్లి రేంజ్, తడికలపూడి సెక్షన్ పరిధిలోని తూర్పుగూడెం - స్టేషన్‌బేతంపూడి సమీపంలోని రిజర్వు ఫారెస్టులో అక్రమంగా మొరం తవ్వుతుండగా అటవీ అధికారులు అడ్డుకున్నారు. బొమ్మనపల్లికి చెందిన మాన్‌సింగ్ జేసీబీని సీజ్ చేసి కొత్తగూడెం డివిజన్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

వైద్యశిబిరానికి స్పందన

కొత్తగూడెంటౌన్: వనమా నగర్ గ్రామంలో సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. సీనియర్ పీఓ ఎం.శ్రావణ్‌కుమార్, పిట్ సెక్రటరీ సీహెచ్ నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు


దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

చుంచుపల్లి: గ్రూప్-1, ఇతర పోటీ పరీక్షల ప్రశ్నాపత్రం లీకేజీ విషయంలో సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేపట్టాలని కోరుతూ శుక్రవారం బస్టాండ్ చిల్డ్రన్ పార్క్ ఎదురుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎంతోమంది విద్యార్థులు త్యాగఫలంతో తెలంగాణ వచ్చిందని, ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల గడిచినా ఏ ఒక్క విద్యార్థికీ ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కేసీఆర్ గద్దె దిగే వరకు బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, ఆకుల నాగేశ్వరావు గౌడ్, సతీష్, కిరణ్, అనిల్ కుమార్, బానోత్ గణేష్, లక్ష్మణ్ అగర్వాల్, రాయుడు నాగేశ్వరరావు, రవీందర్, నరేంద్రబాబు, బాలగోని గోపీకృష్ణ గౌడ్, మాధవ్, రవి గౌడ్, జతంగి కృష్ణ, మిద్దే రాఘవ గౌడ్, రంజిత్, హత్తీరామ్, మోహన్ రావు గౌడ్, గాంధీ, సుద్దాల శంకర్, చంద్రమౌళి, ప్రదీప్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


కొత్తగూడెంటౌన్: మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీత

కొత్తగూడెంటౌన్: సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరూ చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని రామవరం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీత అన్నారు. శుక్రవారం రామవరం నేతాజీ ప్రభుత్వ పాఠశాలలో 11వ వార్డు వనందాస్‌గడ్డ బస్తీలో అంగన్‌వాడీ టీచర్ కల్లూరి రజిత ఆధ్వర్యంలో పోషణ పక్షం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అంగన్‌వాడీ రామవరం సూపర్‌వైజర్ సీత పాల్గొని మాట్లాడారు. పోషక విలువలను వివరించి అందరికి ఆరోగ్య ప్రాధాన్యంపై తెలియజేయాలన్నారు. ఇందుకోసం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి పోషణ పక్షం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ చిరుధాన్యాల పట్ల అవగాహన ఉండాలని, చిరుధాన్యాలతో వంటలు చేసుకొని తింటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ పోషణ పక్షం కార్యక్రమాన్ని ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించి ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు చిరుధాన్యాల ఉపయోగాలపై వ్యాసరచన పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నేతాజీ పాఠశాల హెచ్‌ఎం కే.వెంకటేశ్వర్లు, ఇందిర, ఏఎన్‌ఎం కవిత, ఆశా భవానీ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: చిరుధాన్యాలతో మేలైన ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ ఇల్లెందు ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీప్రసన్న అన్నారు. పోషణ పక్షోత్సవాలలో భాగంగా మండలంలోని చల్లసముద్రం గ్రామపంచాయతీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చిరుధాన్యాల వినియోగంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమ రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చిరుధాన్యాల వినియోగం, ప్రయోజనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించి, బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ విజయకుమారి, సూపర్‌వైజర్ లక్ష్మీకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాసరచన, క్విజ్ పోటీలు..

టేకులపల్లి: పోషణ్ పక్వాడా వారోత్సవాలు మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం గంగారం సెక్టార్ పరిధిలోని లచ్చగూడెం, కిష్టారం, సంపత్‌నగర్, గంగారం, వజ్జోనిగూడెం, చింతోనిచెలక, చంద్రుతండా, శంభునిగూడెం, మేళ్లమడుగు తదితర అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మినుములు, చిరుధాన్యాలు, పోషకాహారంపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా అంగన్‌వాడీ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. సూపర్‌వైజర్ ఎం.లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకటో తేదీనే వేతనాలివ్వాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ట్రెజరీలో బిల్లు పాస్టై ఈ - కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బి.కిషోర్‌సింగ్, బి.రాజు, వి.వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి మాట్లాడారు. ఒకటో తేదీన వేతనాలు రాకపోవడం వల్ల బ్యాంకు రుణాలు చెల్లించడంలో ఆలస్యమవుతోందని, వడ్డీలు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందని, తిరిగి రుణాలు పొందే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిడెడ్ జీతాలకు వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ట్రెజరీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కృష్ణ, హరిలాల్, ఎస్.వెంకటేశ్వర్లు, బి.మురళీమోహన్, టి.శ్రీనివాస్, జి.హతీరాం, ఎం.పద్మారాణి, సుశీల, బి.బాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

జూలూరుపాడు: గుండెపుడి ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరగనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నున్నా రంగారావు తెలిపారు. శుక్రవారం జూలూరుపాడులో నాయకులు మాట్లాడుతూ.. మొదటి విడతలో 12 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ అధ్యక్షులు, అనుబంధ సంఘాలకు నాయకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్సీ శౌరి సుభాష్‌రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు


ఓసీలో నినాదాలు చేస్తున్న కార్మికులు

టేకులపల్లి: సంస్కరణలు, ప్రైవేటీకరణ తదితర పేర్లతో కేంద్ర, రాష్ట్ర పాలకులు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎల్.మారుతీరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కోయగూడెం ఓసీలో సురేష్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2, 3 తేదీలలో కొత్తగూడెంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర 2వ మహాసభలు జరుగుతున్నాయని మోటారు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సీఎంపీఎఫ్, సమాన పనికి సమాన వేతనం, 8 గంటల పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో జరగబోయే రాష్ట్ర మహాసభలో మోటారు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో నరేష్, శ్రీను, రాజేష్, లక్ష్మణ్, శంకర్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాకేష్ కుమార్

జూలూరుపాడు: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో శుక్రవారం సీపీఆర్, ఏఈడీపై ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ.. మనిషి సడెన్ కార్డియాక్ అరెస్ట్ (ఎస్‌సీఏ)కు గురై స్పృహ కోల్పోయినప్పుడు సీపీఆర్, ఏఈడీ చేయాలన్నారు. సీపీఆర్ చేసిన తక్షణమే ఆ వ్యక్తికి సరైన వైద్యం అందించడం వల్ల బతికే అవకాశం ఉంటుందన్నారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్ గుండెపోటు కాదు, గుండెలో కొంత భాగానికి రక్తం ప్రసరణ ఆగిపోయినప్పుడు గుండెపోటు వస్తుందన్నారు. సీపీఆర్ చేస్తే శరీరానికి ఆక్సిజన్‌తో కూడిన రక్తం అందుతుందన్నారు. వయోజనులు, పిల్లలు, శిశువులకు ఛాతిని నొక్కే విధానాన్ని సూచించారు. అదే విధంగా రెస్క్యూ శ్వాస ఎలా అందించాలో కూడా వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, యూడీసీ వెంకటేశ్వరరావు, ఏఎన్‌ఎంలు, ఆస్పత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): అకాల వర్షాలకు జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ.. జిల్లాలో అకాల వర్షాల కారణంగా రైతులు పంటలను తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా మిర్చి, మొక్కజొన్న, వరి, వివిధ పండ్ల తోటలకు నష్టం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రైతులకు నష్టపరిహారం వచ్చి ఉండేదన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించి నష్టపోయిన రైతాంగానికి పూర్తి నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలను కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించ లేదని విమర్శించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూక్యా వెంకటేశ్వర్లు, మాదినేని సతీష్, హెచ్.సతీష్, గుగులోత్ రమేష్, సిరిపురం పుల్లారావు పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతికి ప్రతిబింబం ఉగాది


మాట్లాడుతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పాల్వంచ: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం ఉగాది పండుగ అని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉగాది సంబురాలు శుక్రవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత డాక్టర్ దిలావర్‌కు ఉగాది పురస్కారం అందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జిలానీ, కోలాటం శిక్షకురాలు బేరా శ్రీలక్ష్మిని సన్మానించారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. భవితరాలు మన సంస్కృతిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జెడ్పీచైర్మన్ కోరం కనకయ్య మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా ఉగాది ఉత్సవాలు జరుపుతున్న నిర్వాహకులను అభినందించారు. అన్నవరపు కనకయ్య, ప్రముఖ వైద్యులు రామ్మోహన్‌రావు, డాక్టర్ బిక్కసాని సుధాకర్, మంతపురి రాజుగౌడ్, నామా బుచ్చయ్య పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



ఇల్లెందు మండలంలోని మాణిక్యారం గ్రామ పంచాయతీ దేశ్యా తండా గ్రామ పొలిమెరలో విద్యుత్ స్తంభం ప్రమాకరంగా ఉంది. స్తంభం అడుగు భాగంలో విరిగిపోయి ఉండటంతో ఎప్పుడూ కూలుతుందోనని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు వెంటనే స్పందించి స్తంభాన్ని మార్చాలని కోరుతున్నారు.

- ఇల్లెందురూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : రవి, ట్రాన్స్‌కో ఏఈ, ఇల్లెందు మండలం
సెల్ నంబర్ : 9440814146

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

బి. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 80742 70476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎస్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లెందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎస్. దుర్గాప్రసాద్ - 79979 58226 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమన శుభాకాంక్షలు అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

డి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416